గిర్మాజీపేట : సీతారాముల కల్యాణానికి హాజరైన మేయర్ సుధారాణి

రాయపర్తి: బురహాన్‌పల్లిలో జరిగిన కల్యాణ వేడుకల్లో ఎర్రబెల్లి

ఖిలా వరంగల్ : శివనగర్‌లో కల్యాణ వేడుకలకు హాజరైన నన్నపునేని

కల్యాణ వైభోగమే..

- ఘనంగా రాములోరి పెళ్లి
- మార్మోగిన సీతారామ నామస్మరణ
- వేలాదిగా హాజరైన భక్తజనం
- అన్నదానం చేసిన నిర్వాహకులు
- భక్తులతో సందడిగా మారిన ఆలయాలు

హనుమకొండ : సీతారామ కల్యాణ వేడుకల్లో పాల్గొన్న దాస్యం వినయ్ భాస్కర్, మారపెల్లి సుధీర్‌కుమార్

ఖానాపురం: రంగాపురం కోదండరామాలయంలో పెద్ది సుదర్శన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

మార్కండేయ ఆలయంలో కల్యాణంలో పాల్గొన్న కార్పొరేటర్ నరేంద్రకుమార్

శాయంపేట : ప్రగతి సింగారంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దంపతులు

హనుమకొండ చౌరస్తా : వేయిస్తంభాల దేవాలయంలో సీతారాముల కల్యాణం జరిపిస్తున్న గంగు ఉపేంద్రశర్మ

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లా వ్యాప్తంగా బుధవారం సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని వేదపండితుల మంత్రోచ్చారణలు, మేళతాళాల మధ్య.. వేలాది భక్తజనం సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా మొత్తం సీతారామ నామస్మరణతో మార్మోగింది. ఇందులో భాగంగా ఖిలావరంగల్‌లోని స్వయంభూ శంభులింగేశ్వరస్వామి ఆలయం, ఖిలావరంగల్ రోడ్డులోని శివశక్తి వినాయక్ మందిరం, శివనగర్‌లోని సీతారామచంద్రస్వామి దేవస్థానం, రుద్రమాంబనగర్, బొల్లికుంటలోని శివ కేశవ ఆలయాల్లో నిర్వాహకులు కల్యాణ వేడుకలను కనులపండువగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం వేళ సీతారాముల ఉత్సవ మూర్తులతో శోభాయాత్రను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శివనగర్‌లో జరిగిన కల్యాణ వేడుకల్లో తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొన్నారు. వరంగల్ అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని 32, 39, 40, 41, 42, 43వ డివిజన్లలో సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, ఖిలావరంగల్ పీఏసీఎస్ చైర్మన్ కేడల జనార్దన్, కార్పొరేటర్లు పల్లం పద్మ, సిద్ధం రాజు, మరుపల్ల రవి, పోశాల పద్మ, గుండు చందన తదితరులు పాల్గొన్నారు. అలాగే, గోకులం కాలనీలో కల్యాణోత్సవం జరిగింది. వరంగల్ 27వ డివజన్ పరిధిలోని నీలాదేవి, భూదేవీ సహిత గోవిందరాజుల స్వామి ఆలయంలో ఆలయ అనువంశీయ అర్చకులు సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. 36వ డివిజన్ పరిధిలోని భక్త హనుమాన్ ఆలయంలో ఆలయ కమిటీ ప్రతినిధుల పర్యవేక్షణలో రాములోరి కల్యాణం జరిగింది. వరంగల్‌చౌరస్తాలోని ఆర్ఎన్‌టీ రోడ్‌లో గోల్డ్ అండ్ డైమండ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారాముల కల్యాణానికి మేయర్ గుండు సుధారాణి హాజరయ్యారు. అలాగే, బట్టలబజార్‌లోని వేంకటేశ్వరాలయ కల్యాణ మండపంలో బజూరి వైకుంఠం-వేద్య దంపతుల ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహించి అన్నదానం చేశారు. నర్సంపేట పట్టణంలోని 24 వార్డులు, మండలంలోని ముగ్దుంపురం, గురిజాల, గుంటూర్‌పల్లి, లక్నేపల్లి, రామవరం, భోజ్యనాయక్‌తండా, ముత్తోజిపేట, ఇటుకాలపల్లి, రాజపల్లి, మాదన్నపేట, కమ్మపల్లిలో సీతారాముల కల్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

వాడవాడలా వేడుకలు

వరంగల్‌లోని కాశీబుగ్గ, లేబర్‌కాలనీ, ఓసిటీ, ఎనుమాముల, ఎస్ఆర్‌నగర్, ఎన్‌టీఆర్‌నగర్, బాలాజీనగర్, పైడిపల్లి, కొత్తపేట, ఆరెపల్లిలో సీతారామ నామస్మరణ మార్మోగింది. 3వ డివిజన్ ఆరెపల్లిలోని రామాలయంలో జరిగిన కార్యక్రమానికి ఎల్లావుల లలితాకుమార్ యాదవ్, వరంగల్ పీఏసీఎస్ చైర్మన్ ఇట్యాల హరికృష్ణ హాజరయ్యారు. 14వ డివిజన్ ఎస్ఆర్‌నగర్‌లో ఘనంగా వేడుకలు జరిగాయి. వరంగల్ 18వ డివిజన్ చెన్నారెడ్డి కాలనీలోని పంచముఖ నాగవీరేశ్వర ఆలయంలో సీతారాముల కల్యాణానికి తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొన్నారు. 19వ డివిజన్ ఓసిటీ రోడ్డులోని సీతారామాంజనేయ లక్ష్మీగణపతి అయ్యప్పస్వామి ఆలయంలో కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు. కనకదుర్గామాత ఆలయంలో, 20వ డివిజన్ కాశీబుగ్గలోని భక్తమార్కండేయ స్వామి ఆలయంలో కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఓసిటీలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. వరంగల్ శ్రీనివాస కాలనీలోని శృంగేరి శంకరమఠం, మట్టెవాడలోని వేణుగోపాలస్వామి ఆలయం, సెకండ్ డాక్టర్స్ కాలనీలోని వరద వేంకటేశ్వరస్వామి, కొత్తవాడలోని ప్రసన్నాంజనేయస్వామి, భక్త మార్కండేయ, ములుగురోడ్డులోని వరద దత్తక్షేత్రం, వాసవీమాత ఆలయం, దేశాయిపేట రోడ్డు గణేశ్‌నగర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయం, ఎన్‌పీఆర్‌నగర్, దేశాయిపేటలోని సాయిబాబా ఆలయంలో సీతారాముల కల్యాణాన్ని వైభవంగా జరిపారు. హనుమకొండ విజయగణపతి మందిరంలో అర్చకుడు విజయ సారథి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఆలయాలకు పోటెత్తిన భక్తులు

నెక్కొండలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, అర్చకుడు బి.వి.ఎన్.శాస్త్రి పర్యవేక్షణలో కల్యాణ క్రతువు సాగింది. రామలింగేశ్వర సేవా సమితి సభ్యులు దొడ్డ విజయ్‌కుమార్-కవిత, ముప్పిడి శ్రీకాంత్-మౌనిక, కరంబోత్ గోపీనాథ్-సుమలత దంపతులు అరతులం బంగారు మంగళ సూత్రాలు, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి-రుక్మిణి దంపతులు 108 ముత్యాలను సమర్పించగా.. బండి విజయ్‌భాస్కర్‌రెడ్డి-సుజాత దంపతులు ధ్వజస్తంభానికి కాంతులీనేలా మెరుగులు దిద్దించారు. అలాగే, నెక్కొండలోని ఆంజనేయస్వామి, పంచముఖ ఆంజనేయస్వామి ఆలయాల్లో గున్ను సోదరుల ఆధ్వర్యంలో, గుండ్రపల్లిలోని సీతారామంజనేయస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవం కనులపండువగా సాగింది. పత్తిపాక, బొల్లికొండ గుట్టలపై శ్రీరామనవమి సందర్భంగా జాతరలు నిర్వహించారు. ఖానాపురంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో, రంగాపురం, అశోక్‌నగర్ కోదండరామాలయం, బుధరావుపేట వేంకటేశ్వరస్వామి, ధర్మారావుపేట శివరామక్షేత్రం ఆలయంలో సీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. రంగాపురం, ధర్మారావుపేటలో నిర్వహించిన వేడుకలకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరయ్యారు. చెన్నారావుపేటలో శివరామ కల్యాణం కమిటీ ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. హసన్‌పర్తి మండలం పెంబర్తిలో సీతారామస్వామి, సీతాదేవి, లక్ష్మణుడు, ఆంజనేయస్వామి విగ్రహాలను మేళతాళాల మధ్య ఆలయానికి తీసుకొచ్చి పచ్చని తోరణాల మధ్య అంగరంగా వైభవంగా సీతారాముల కల్యాణాన్ని జరిపించారు. అనంతరం బాలాజీ టింబర్ డిపో యజమాని రాజేశ్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. రాయపర్తిలోని ఆది మహాలక్ష్మీ గోదా వరదరాజ వేణుగోపాల సీతారామచంద్రస్వామి ఆలయంలో రామయ్య వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది. బురహాన్‌పల్లిలో జరిగిన కల్యాణోత్సవానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరయ్యారు. మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ఎస్ఆర్ఆర్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి సీతారాముల కల్యాణోత్సవానికి హాజరై రూ. 1,00,116 వెచ్చించి సీతమ్మ, రామయ్యకు బంగారు ఆభరణాలు సమర్పించారు. ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయ సముదాయంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో వెంకటాపురం, గర్నిళ్లపల్లి, ఉడుతగూడెం, లింగమోరిగూడెం, రాంనగర్, నందనం, కక్కిరాలపల్లి, పంథిని, పున్నేల్, ముల్కలగూడెం, కొండపర్తి, నర్సింహులగూడెం, ఒంటిమామిడిపల్లిలో సీతారాముల కల్యాణాన్ని నిర్వహించారు.

హనుమకొండ జిల్లాలో..

శ్రీరామనవమి సందర్భంగా బుధవారం హనుమకొండ జిల్లా వ్యాప్తంగా శ్రీసీతారాముల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్‌కుమార్‌తో కలిసి వరంగల్ పశ్చిమ నియోజక వర్గం పరిధిలోని వివిధ డివిజన్లలో బుధవారం జరిగిన కల్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. వేయిస్తంభాల గుడిలో ప్రత్యేక పూజల అనంతరం ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ ఆధ్వర్యంలో సీతారామ కల్యాణం నిర్వహించారు. సీతమ్మ తరపున న్యాయవాది కర్రె రవీంద్రనాథ్-వసంత దంపతులు, శ్రీరాముడి తరుపున హనుమకొండ ఏసీపీ దేవేందర్‌రెడ్డి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. ఎల్కతుర్తి మండలంలోని పెంచికలపేట, సూరారం తదితర గ్రామాలతోపాటు భీమదేవరపల్లి మండలం ముల్కనూరు, కొత్తపల్లి ఆలయాల్లో జరిగిన కల్యాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై పూజలు నిర్వహించారు. నగరంలోని కొత్తూరుజెండా, న్యూశాయంపేటలోని శ్రీభక్తాంజనేయస్వామి ఆలయాలతోపాటు లోటస్ కాలనీలో జరిగిన వేడుకల్లో పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి-నీలిమ దంపతులు పాల్గొని పూజలు చేశారు. అలాగే హంటర్‌రోడ్‌లోని నందిహిల్స్‌లోని పంచముఖ హనుమాన్ ఆలయంలో నిర్వహించిన వేడుకల్లో వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేశ్ పూజలు నిర్వహించారు. పరకాలలోని సీతారామచంద్రస్వామి ఆలయంతో పాటు ఆత్మకూరు మండలం అక్కంపేటలో జరిగిన కల్యాణోత్సవంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు. తిరుమలగిరిలో మాజీ సర్పంచ్ రంపీస మనోహర్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బూర సాంబయ్య అన్నదానం చేశారు. శాయంపేట మండలంలోని ప్రగతి సింగారంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో జరిగిన కల్యాణ వేడుకలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, జ్యోతి దంపతులు పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలను అందజేశారు. అలాగే, మత్స్యగిరి స్వామి దేవాలయంతోపాటు పత్తిపాక , మాందారిపేట తదితర గ్రామాల్లో ఘనంగా కల్యాణోత్సవం నిర్వహించారు. హనుమకొండ సాయిబాబా మందిరంతోపాటు పద్మాక్షికాలనీలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం, కాజీపేటలోని రైల్వే దేవాలయం, శ్వేతార్క ఆలయం, విష్ణుపురిలోని పంచముఖాంజనేయస్వామి, డీజిల్ కాలనీలోని శ్రీ అభయాంజనేయస్వామి, సోమిడిలోని ఆంజనేయస్వామి, దర్గా కాజీపేట రామాలయం, చైతన్యపురి కాలనీలోని శ్రీ వెంకటేశ్వరస్వామి, ప్రశాంత్‌నగర్ పార్కులో దేవాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. దామెర మండలం ఊరుగొండ, ల్యాదెళ్ల, ఓగులాపురం, దమ్మన్నపేట, వెంకటాపురం, పులుకూర్తి గ్రామాలతోపాటు గీసుగొండ మండలంతో పాటు గ్రేటర్ వరంగల్ 15,16వ డివిజన్‌లో ని పలు గ్రామాల్లో శ్రీరామ నవమి వేడుకలను నిర్వహించారు. సంగెం, నడికూడ, ధర్మసాగర్ మండలాల్లో కూడా కల్యాణోత్సవాలు ఘనంగా జరిగాయి. మడికొండ మెట్టుగుట్టపై జరిగిన సీతారాముల కల్యాణోత్సవంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. మారుతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

భీమదేవరపల్లి : ముల్కనూరు దేవాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్

పరకాల : స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

రెండు కేజీల గంజాయి పట్టివేత

హసన్‌పర్తి, ఏప్రిల్ 17: వేర్వేరు ఘటనల్లో గంజాయి పట్టుకొని ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ సురేశ్ తెలిపారు. ముచ్చర్ల శివారులో బుధవారం హసన్‌పర్తి పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ముగ్గురు వ్యక్తులు ఆటోలో వస్తూ పోలీసులను చూసి పారిపోతున్నారు. వెంటనే సిబ్బంది వెంబడించి పట్టుకొని ఆటోను తనిఖీ చేయగా కేజీ గంజాయి లభించింది. అలాగే, హసన్‌పర్తి పెద్ద చెరువుకట్ట వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా స్కూటీపై వెళ్తున్న ముగ్గురు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోతున్న క్రమంలో పట్టుకొని తనిఖీ చేసి కేజీ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఆటో, స్కూటీతో పాటు పెద్దమ్మగడ్డకు చెందిన సైలానిబాబా(22), సుభాష్‌నగర్ కొత్తూరు జెండాకు చెందిన ఎండీ నవాజ్(23), పోచమ్మకుంటకు చెందిన బొజ్జ పూర్ణచందర్(26), హసన్‌పర్తికి చెందిన బొమ్మటి సాయిచరణ్(23), శ్రీనగర్‌కాలనీ హనుమకొండకు చెందిన గొట్టె సుమంత్(21), హసన్‌పర్తికి చెందిన కన్నం వినయ్ బాబుపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

కేయూలో విద్యార్థి నాయకుల ఆందోళన

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 17: కేయూలోని గర్ల్స్ హాస్టల్‌లో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏబీఎస్ఎఫ్ నాయకులు ఆందోళన చేపట్టారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని, అన్ని వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న యూనివర్సిటీ అధికారులు ఆందోళన చేస్తున్న వారి వద్దకు వచ్చి మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన

పర్వతగిరి, ఏప్రిల్ 17: మండల కేంద్రం, చౌటపెల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీసీవో సంజీవరెడ్డి బుధవారం సందర్శించారు. ప్యాడీ క్లీనర్, మ్యాచర్ మిషన్, టార్పాలిన్లు, కాంటాలు, నిర్వహణ పుస్తకాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు సూచనలు చేశారు. ఆయన వెంట ఏపీఎం తోటకూరి కృష్ణమూర్తి, సీసీలు కాంతయ్య, రమాదేవి, సుధాకర్, రవీందర్‌రాజు, వీవోఏలు కరుణ, రజిత, అరుణ పాల్గొన్నారు.

కడియం శ్రీహరివి వెన్నుపోటు రాజకీయాలు

వేలేరు, ఏప్రిల్ 17 : వెన్నుపోటు రాజకీయాలకు పెట్టింది పేరు కడియం శ్రీహరి అని, టీడీపీలో ఉన్నప్పటి నుంచే ఆయన కుట్రలు, మోసాలతో కూడిన రాజకీయాలు ఒంటబట్టిచ్చుకున్నాడని వేలేరు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ధ్వజమెత్తారు. మండలంలోని సోడాషపల్లిలోని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి నివాసంలో పార్టీ అధ్యక్షుడు అధ్యక్షుడు మరిజె నర్సింహారావు, జడ్పీటీసీ చాడ సరితారెడ్డి అధ్యక్షతన బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కృషి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి అండతో గెలిచిన కడియం శ్రీహరి ఇటీవల ఎమ్మెల్యే పల్లాపై చేసిన విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో దేవుడిలా నిలిచిన వ్యక్తి ఇప్పుడు పార్టీ మారడంతోనే దొంగలా కన్పిస్తున్నాడా? అని ధ్వజమెత్తారు. నీతి నిజాయితీ అని చెప్పుకునే కడియం శ్రీహరి దమ్ముంటే బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కడియం శ్రీహరి మోసపూరిత రాజకీయాలకు స్టేషన్ ఘన్‌పూర్‌లో మరో నాయకురాలు బలి కాబోతున్నదని జోస్యం చెప్పారు. అతడి రాజకీయ జీవితంలో ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఏ అభివృద్ధి పనులు చేశాడో చెప్పాలని ప్రశ్నించారు. నూతనంగా ఏర్పడ్డ వేలేరు మండలంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సుమారు రూ.200కోట్ల నిధులు తీసుకువచ్చి పలు అభివృద్ధి పనులు చేశారని చెప్పారు. దొంగే దొంగ దొంగ అన్నట్లు ఉంది కడియం శ్రీహరి వ్యవహారమని ఎద్దేవా చేశారు. ఇంకోసారి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై నిందలు వేస్తే ఊరుకోమని, తప్పుడు ఆరోపణలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. సమావేశంలో సోడాషపల్లి బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, వైస్ఎంపీపీ సంపత్, కోఆప్షన్ సభ్యుడు జానీ, మాజీ సర్పంచ్ మాధవరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు భూపతిరాజ్, సంపత్, మహేందర్, సురేశ్, రాజు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ సరితారెడ్డి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-323227

లోన్స్

★SBH లో ఖాతా ఉన్న ప్రభుత్వ ఉద్యోగస్తులకు శుభవార్త, ఎటువంటి సమస్యలున్న Solve చేసి లోన్స్ ఇప్పించబడును. సంప్రదించండి సెల్ : 9493910808.
NTW-323304

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

WANTED

★KFC Hiring P/F Time Jobs in Hyd. SSC Pass, 18 yrs Abv. M&F. 13k with Food & Accom. PF/ Medical/ Bonus/ Incentive. Ph: 9392526486, 9704449461, 8688442326.
NT-136

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K Ph: 9640258899/9640468899
NT-311829

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

కాజీపేటలో ప్రచారం చేస్తున్న సుధీర్ కుమార్, దాస్యం వినయ్‌భాస్కర్

బీఆర్ఎస్ గెలిస్తేనే ఢిల్లీలో తెలంగాణ గళం

పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్

కాజీపేట, ఏప్రిల్ 17 : రాష్ట్రంలో త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తేనే ఢిల్లీలో తెలంగాణ గళం మోగుతుందని, ఈ మేరకు ప్రతి ఒక్కరూ వారిని గెలిపించాలని హనుమకొండ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ కోరారు. కాజీపేట పట్టణంలోని ప్రధాన రహదారి ఇరువైపుల దుకాణాల్లో బుధవారం ఆయన ఎంపీ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి ఓటు వేసిన నాలుగు నెలల్లోనే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటమి తప్పదన్నారు. వరంగల్ ఎంపీగా సుధీర్‌కుమార్ గెలుపొందడం ఖాయమన్నారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు నార్లగిరి రమేశ్, మిట్టపల్లి రవీందర్, రఘు, సయ్యద్ సర్వర్, కొండ్ర శంకర్, వినయ్, కోటి లింగం, మహమూద్, పాము రాజేశ్, తేలు సారంగపాణి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వీసీలో పాల్గొన్న కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్లు, అధికారులు

నామినేషన్ల స్వీకరణకు పకడ్బందీ ఏర్పాట్లు

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ ● వీసీలో పాల్గొన్న అధికారులు

హనుమకొండ, ఏప్రిల్ 17: రాష్ట్రంలోని పార్లమెంట్ స్థానాలకు సంబంధించి గురువారం నుంచి ప్రారంభమయ్యే నామినేషన్ల ప్రక్రియకు రిటర్నింగ్ అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. బుధవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఎన్నికల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వికాస్ రాజ్ మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా ఆర్వో కార్యాలయాల వద్ద ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఏర్పాట్లు చేయాలన్నారు. 28న రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల రాండమైజేషన్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్ రాధికా గుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ ఎంఏ బారి, డీఆర్వో వైవీ గణేశ్, జడ్పీ సీఈవో విద్యాలత, డీఆర్డీవో నాగపద్మజ, ఆర్డీవోలు డాక్టర్ నారాయణ, వెంకటేశ్, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

20 నుంచి క్రికెట్ ఉచిత శిబిరాలు

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 17: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సౌజన్యంతో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఐదు సెంటర్లలో ఈ నెల 20 నుంచి మే 20 వరకు ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నట్లు వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు పెద్ది ప్రవీణ్‌గౌడ్, కార్యదర్శి చాగంటి శ్రీనివాస్ తెలిపారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామీణ జిల్లాలో క్రికెట్ అభివృద్ధే ధ్యేయంగా ప్రతి క్రికెట్ సెంటర్‌కు జంబో క్రికెట్ కిట్, మ్యాట్, బ్యాక్స్‌నెట్, గ్లేస్‌బాల్స్, టెన్నిస్‌బాల్స్‌తో పాటు పాల్గొన్న శిక్షణలో క్రీడాకారులకు 30 రోజుల పాటు కోడిగుడ్డు, అరటిపండు అందించనున్నట్లు తెలిపారు. కోచ్‌లకు రూ.15 వేల గౌరవ వేతనం, గ్రౌండ్‌మెన్‌కి రూ.10 వేలు అందించాలని తీర్మానం చేసినట్లు తెలిపారు. అండర్-14, 16, 19, 23 బాలబాలికల విభాగాల్లో జరిగే ఈ శిబిరాలకు ఈనెల 18లోపు తప్పనిసరిగా www.hycricket.org వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. క్యాంపులో ఉత్తమ ప్రతిభ చూపిన క్రీడాకారులను మే నెల చివరివారంలో జరగనున్న రాష్ట్రస్థాయి టీడీఎల్-24 టోర్నమెంట్‌కు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఉపాధ్యక్షులు నజీమ్, రఘురం, ఖాజా, కార్యవర్గ సభ్యులు అభినవవినయ్, మట్టెడ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ (9849570979) : ఎల్బీకాలేజీలో కోచ్‌లు గోవిందసింగ్, బి.వేణు, ఝాన్సీ
మహబూబాబాద్(9866479666) : సిద్ధార్థ హైస్కూల్‌లో కోచ్‌లు కుమార్, వినయ్
భూపాలపల్లి (8897805683) : సింగరేణిలో కోచ్‌లు కరుణాకర్, రాజ్‌కుమార్
పరకాల(9666206662) : జూనియర్ కాలేజీలో కోచ్ బొజ్జం అ